- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

ఆదివారం
12-04-2026

సంపుటి : 01 సంచిక : 21 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్.



Mr. NAKKA RAJU
Chairman of Namastey Mahaaprabha

Published From RANGAREDDY తెలంగాణ. RNI NO : TGTEL/26/A0738 VOLUME : 01 ISSUE :21 NAMASTEY MAHAAPRABHA

## యూపీఐ పేమెంట్స్‌కు పదేళ్లు పూర్తి..






- 49 శాతం వాటాతో భారత్‌దే అగ్రస్థానం..!

**న్యూఢిల్లీ ఏప్రిల్ 11( మహాప్రభ)**

భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రియల్-టైమ్ చెల్లింపుల లావాదేవీల్లో ఏకంగా 49 శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని తెలిపింది. గణాంకాల ప్రకారం.. కేవలం 2026 జనవరి నెలలోనే యూపీఐ ద్వారా -మిగతా 3 లో

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

- ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి.
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.
- అధికారికంగా ప్రకటించిన బోర్డు





**హైదరాబాద్ ఏప్రిల్ 11( మహాప్రభ)**

తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు -మిగతా 3 లో



## బెంగాల్‌లో తృణమూల్‌కు ఓటమి భయం

- అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు
- బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తాం
- పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం.
- బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

**కోల్‌కతా, ఏప్రిల్ 11( మహాప్రభ)**

పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత -మిగతా 3 లో

## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

### 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్రం వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి





**హైదరాబాద్, ఏప్రిల్ 11( మహాప్రభ)**

కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు -మిగతా 3 లో



## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

- విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం
- అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ
- కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన

**హైదరాబాద్,ఏప్రిల్ 11( మహాప్రభ)**

ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే -మిగతా 3 లో



## 200కు పైగా సీట్లలో గెలుస్తున్నాం

- ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వ ఏర్పాటు
- ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధీమా
- అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారింది

**చెన్నై,ఏప్రిల్ 11( మహాప్రభ)**


తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని, కలైంజ్ఞర్ మహిళా సాధికారతా పథకం కింద నెలకు రూ.1000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పాఠశాల పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, రెండు లక్షల -మిగతా 3 లో

## తేలిపోయిన సన్‌రైజర్స్ బౌలర్లు !

- ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్‌కు మూడో ఓటమి
- పంజాబ్ కింగ్స్ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం
- అభిషేక్ శర్మ 28 బంతుల్లో 74 రన్స్
- శివంగ్ కుమార్ మినహా సన్ రైజర్స్ బౌలర్లంతా దారుణంగా విఫలం
- 219 రన్స్ కొట్టినా కాపాడలేకపోయిన బౌలర్లు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 11( మహాప్రభ)**

ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్ హైదరాబాద్ మూడో ఓటమిని చవిచూసింది. శనివారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచులో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. బ్యాటర్లు రాణించడంతో 219 రన్స్ చేసినా.. బౌలర్ల వైఫల్యంతో మరో ఓటమిని ఖాతాలో వేసుకుంది. ఈ టోర్నీలో మూడో విజయాన్ని ఖాతాలో వేసుకున్న పంజాబ్ కింగ్స్.. పాయింట్స్ టేబుల్‌లో 7 పాయింట్లతో రెండో -మిగతా 3 లో





## ఎప్పుడు ఎన్నికలొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలే



### కేసీఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు

- అనేక హామీలతో డబ్బా కొట్టుకున్న రేవంత్
- నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
- రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు
- మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నాడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నాడు..
- ఇబ్రహింపట్నం కార్యకర్తల భేటీలో కేటీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 11( మహాప్రభ)**

ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి -మిగతా 3 లో



## ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కు

- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో 90 లక్షల మంది పేర్లను బీజేపీ బలవంతంగా తొలగించింది
- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు గెలవలేక తప్పడు మార్గాల ద్వారా ఓట్లను రాబట్టుకునేందుకు బీజేపీ కుట్రలు
- తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసే యత్నం
- ఎన్నికల ప్రచారసభలో మమతా బెనర్జీ విమర్శలు

**కోల్‌కతా, ఏప్రిల్ 11( మహాప్రభ)**

ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు ప్రయత్నించినట్టు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియారిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పడు కేసులు బనాయించడం ద్వారా భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు. అయితే ఆ పార్టీ గేమ్ ప్లాన్‌ను టీఎంసీ కార్యకర్తలు, ప్రజలు భగ్నం చేశారని తెలిపారు. భవనాపూర్‌లో మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీలో ఉన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో 90 లక్షల మంది పేర్లను బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా బెనర్జీ ఈ సందర్భంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు గెలవలేక తప్పడు మార్గాల ద్వారా ఓట్లను రాబట్టుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే లక్షలాది ఓటర్లను వాళ్లు తొలగించారని, -మిగతా 3 లో





## బీఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

- ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరం
- బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు
- బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు.
- కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

**ములుగు, ఏప్రిల్ 11( మహాప్రభ)**

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

-మిగతా 3 లో

# బీహార్‌లో రోడ్డు పక్కన పరీక్ష!




**పాట్నా ఏప్రిల్ 11( మహాప్రభ)**
బీజేపీ పాలిత బీహార్‌లో ఓ గ్రామంలోని రోడ్డు పక్కన కొందరు పిల్లలు శ్రద్ధగా పరీక్ష రాయడం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది. 'సివాన్ జిల్లాలోని ఓ కోచింగ్ కేంద్రం విద్యార్థులు రోడ్డు పక్కన పరీక్ష రాస్తూ ఇలా కనిపించారు. ఇందుకే బీహార్ భారత్‌లోనే అత్యల్ప అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా నిలిచింది' అని ఎక్స్‌లో షేర్ చేసిన ఓ వీడియో కింద రాశారు.ప్రజలు రోడ్లపై ప్రయాణిస్తుండగా కొందరు పిల్లలు నిలబడి, మరి కొందరు కూర్చొని పరీక్ష రాస్తున్న దృశ్యాన్ని చాలా మంది నెటిజన్లు జీర్ణించుకోలేకపోయారు. 'ఎక్కడైతే ఆరు బయలే తరగతి గదిగా మారుతుందో' అని ఒకరు దీనిపై వ్యాఖ్యానించగా 'దీపం కింద చీకటి ఇంకా తొలగిపోలేదు' అని మరొకరు కామెంట్ చేశారు.ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన విద్యా బోధన లేకపోవడం వల్లే ప్రైవేట్ కోచింగ్ కేంద్రాలు కిక్కిరిసిపోతున్నాయని మరొకరు వ్యాఖ్యానించారు. విద్యా వ్యవస్థలోనే అసలు సమస్య ఉందని మరొకరు వ్యాఖ్యానించారు. ఒక నెటిజన్ మాత్రం శ్రద్ధగా పరీక్ష రాసిన పిల్లల స్ఫూర్తిని మెచ్చుకున్నారు.

# రాహుల్ గాంధీతో మాట్లాడిన మోదీ.. వీడియో వైరల్



**న్యూఢిల్లీ: ఏప్రిల్ 11( మహాప్రభ)**
పార్లమెంట్ ఆవరణలో  అరుదైన దృశ్యం చోటుచేసుకున్నది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో ప్రధాని మోదీ కాసేపు మాట్లాడారు. దీంతో ఆ వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నది. కారు నుంచి దిగి వెళ్తున్న మోదీ కాసేపు ఆగి రాహుల్‌తో ముచ్చటించారు. చాలా దగ్గర నిలుచుకున్న ఆ ఇద్దరూ ఓ నిమిషం పాటు మాట్లాడుకున్నారు. పార్లమెంట్‌లో ఎప్పుడూ విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకునే కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా ఆ మీటింగ్ పట్ల ఆసక్తి కనబరిచారు.పార్లమెంట్ ఆవరణలో ఉన్న ప్రేరణ స్థల్‌కు మోదీ వెళ్లారు. మహాత్మా జ్యోతిభా పూలే 200వ జయంతి సందర్భంగా నివాళి అర్పించేందుకు మోదీ వెళ్లారు. అయితే ఆ మార్గంలో ఉన్న రాహుల్‌తో ఆయన కాసేపు ముచ్చటించారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ కూడా ఉన్నారు. అయితే రాహుల్, మోదీ ఏం మాట్లాడుకున్నరన్న దానిపై క్లారిటీ లేదు.

# మనుషులపై సీగల్స్ ఎటాక్!



**న్యూఢిల్లీ: ఏప్రిల్ 11( మహాప్రభ)**
స్కాట్లాండ్ ప్రజలపై పక్షులు యుద్ధం ప్రకటిస్తున్నాయి. దేశంలోని రద్దీగా ఉండే పలు ప్రాంతాల్లో గుమిగూడిన వారిపై, ముఖ్యంగా పిల్లలపై సీగల్స్ అనే పక్షులు దాడులు చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు ఏకంగా 16 వరకూ జరిగినట్టు అధికారులు పేర్కొన్నారు. తొలుత ఒక పక్షి ఒక పిల్లాడిపై ఎటాక్ చేయగానే.. అప్పటికే సిద్ధంగా ఉన్న మరిన్ని పక్షులు ఒకదాని వెనుక ఒకటి వచ్చి బాధిత బాలుడిని పొడిచినట్టు వీడియోల్లో కనిపిస్తున్నది.మనుషుల మాదిరిగా పక్షులు కూడా ప్లానింగ్ ప్రకారం దాడులు చేయడమేంటని పలువురు ఆశ్చర్యపోతున్నారు. అయితే స్కాట్లాండ్‌లో ప్రస్తుతం ఈస్టర్ ఎగ్ హంట్ వేడుకలు జరుగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఓ ఆటను నిర్వహిస్తారు. ఈ ఆటలో దాచిపెట్టిన ఉడికిన కోడి గుడ్లను పిల్లలు కనిపెట్టి బహుమతులు గెలుచుకోవాల్సి ఉంటుంది. అయితే, తాము పెట్టిన గుడ్లను తీసుకోవడానికి పిల్లలు వస్తున్నారేమోననుకొని సీగల్స్ ఇలా దాడి చేస్తున్నట్టు పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.

# ముంబైలో అగ్నిప్రమాదం..

-- ఇద్దరు పిల్లలు, ఒక వ్యక్తి మృతి

**ముంబై ఏప్రిల్ 11( మహాప్రభ)**
ముంబైలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మీరా భయందర్ ప్రాంతంలోని మురికివాడల్లో శనివారం పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మీరా భయందర్‌లోని ఇంద్రలోక్ ఫేజ్ 4లో ఈ అగ్నిప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనలో ఇద్దరు పిల్లలు, 40 ఏళ్ల వ్యక్తి మరణించారు. అయితే మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతోనే ఈ మంటలు ఎగిసిపడినట్లుగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఆర్టెమిస్ మిషన్ విజయవంతం

- సురక్షితంగా సముద్ర జలాల్లోకి ల్యాండ్ అయిన ఓరియాన్
-- సురక్షితంగా వ్యోమగాముల బృందం
-- చంద్రునిపైకి ప్రయోగాల్లో కీలక అడుగు


**వాషింగ్టన్ ఏప్రిల్ 11( మహాప్రభ)**
దాదాపు అర్ధ శతాబ్ద కాలం తర్వాత చంద్రునికి అత్యంత దగ్గరగా వెళ్ళిన ఆర్టెమిస్ మిషన్ 10రోజుల యాత్ర విజయవంతంగా పూర్తయింది. భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారు జామున 5.37గంటలకు కాలిఫోర్నియా సమీపంలోని పసిఫిక్ మహా సముద్రంలోని శాన్‌డియాగో తీరంలో ఓరియాన్ కాప్స్యూల్ 'ఇంటిగ్రిటీ' సురక్షితంగా ల్యాండ్ అయింది. దీంతో ఓరియాన్ వ్యోమనౌకలో చంద్రుడిని విజయవంతంగా చుట్టేసిన వ్యోమగాములు కమాండర్ రీడ్ వైజ్‌మన్, పైలట్ విక్టర్ గ్రోవర్, మిషన్



స్పెషలిస్ట్‌లు క్రిస్టినా కోచ్, జెరెమి హాన్సెన్‌లతో కూడిన బృందాన్ని నాసా, నేవీ బృందాలు సురక్షితంగా బయటకు తీశాయి. గతంలో మానవులు ఎవరూ వెళ్ళనంత దూరం అంతరిక్షంలోకి వెళ్ళివచ్చిన ఈ నలుగురు వ్యోమగాములు సురక్షితంగా, ఆరోగ్యంగా వున్నారని నాసా ప్రకటించింది. చంద్రుడిని విజయవంతంగా చుట్టేసి వచ్చిన వీరు మొత్తంగా 11లక్షల కిలోమీటర్లు ప్రయాణించారు. భవిష్యత్తుల్లో చంద్రునిపైకి దిగే దిశగా జరిగే ప్రయోగాలకు ఇదొక కీలకమైన అడుగు కానుంది.
గంటకు 40వేల కిలోమీటర్ల వేగంతో ఓరియాన్ తిరిగి భూ కక్ష్యలోకి ప్రవేశించే ప్రక్రియ చాలా ప్రమాదకరమైనది, భూ వాతావరణంలోకి ప్రవేశించే సమయంలో తీవ్రమైన రాపిడులు కారణంగా చెలరేగా అధిక ఉష్ణోగ్రతలు పెచ్చరిల్లుతాయి. ఓరియాన్ ఉష్ణ కవచం ఆ వేడిమిని విజయవంతంగా తట్టుకుని నిలిచింది. ఆ దశను విజయవంతంగా అధిగమించడంపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. అయితే ఓరియాన్ విజయవంతంగా ఆ దశను అధిగమించి పారాచూట్ల సాయంతో సముద్ర జలాల్లో ల్యాండ్ అయింది.

# రజినీకాంత్, ధనుష్ ఇళ్లలో బాంబులు పెట్టినట్లు బెదిరింపు

**న్యూఢిల్లీ: ఏప్రిల్ 11( మహాప్రభ)**
తమిళ సినీ పరిశ్రమ  కి చెందిన ఇద్దరు అగ్ర నటుల ఇళ్లలో బాంబులు పెట్టినట్లు వచ్చిన సందేశం చెన్నై నగరాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. తమిళనాడు డీజీపీ కార్యాలయానికి వచ్చిన ఒక బెదిరింపు ఈమెయిల్ పోలీసులకు ముచ్చెమటలు పట్టించింది. పోయెస్ గార్డెన్‌లోని సూపర్ స్టార్ రజనీకాంత్ నివాసంలో, అల్వార్‌పేటలో ఉన్న హీరో ధనుష్ నివాసంలో బాంబులు అమర్చామని, అవి ఏ క్షణమైనా పేలవచ్చని ఆ బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు. ఈ సమాచారం బయటకు రావడంతో ఒక్కసారిగా అభిమానుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది.ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు వెంటనే బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి రంగంలోకి దిగారు. ఇద్దరు నటుల నివాసాల



వద్దకు చేరుకున్న భద్రతాదళాలు సుమారు గంటన్నరపాటు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించాయి. ఇంటి లోపల, గార్డెన్ ప్రాంతం, పరిసరాల్లో అణువణువూ గాలించారు. కానీ ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలుకానీ, అనుమానాస్పద వస్తువు కానీ లభించలేదు. చివరకు అది ఒక 'ఫేక్ మెయిల్' అని అధికారులు నిర్ధారించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కేవలం భయాందోళనలు సృష్టించేందుకే ఎవరో ఆకతాయిలు ఈ పనికి ఒడిగట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు.గతంలోనూ విజయ్, అజిత్ వంటి ప్రముఖుల ఇళ్లకు ఇలాంటి బెదిరింపులు ఎదురైన సందర్భాలు ఉన్నప్పటికీ.. ఈసారి నేరుగా డీజీపీ కార్యాలయానికే మెయిల్ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈమెయిల్ పంపిన వ్యక్తి ఎవరు..? ఏ ఐపీ అడ్రస్ ద్వారా ఈ మెయిల్ పంపారనే కోణంలో సైబర్ క్రైమ్ విభాగం ఆరా తీస్తోంది. తప్పుడు సమాచారంతో ప్రజలను, పోలీసు యంత్రాంగాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. ముందుజాగ్రత్త చర్యగా రజనీకాంత్, ధనుష్ నివాసాల వద్ద అదనపు భద్రతను ఏర్పాటుచేశారు.

# ఇంత ఉత్సాహాన్ని గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదు..

బెంగాల్ ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ: ఏప్రిల్ 11( మహాప్రభ)**
పశ్చిమబెంగాల్  లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్ లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్రమోదీ  అన్నారు. శనివారం మధ్యాహ్నం తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేకపోయేవాళ్లమని, మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమని అన్నారు.ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే.. గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం



విడుదల చేస్తామని హామీఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోందని.. ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టంచేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు. కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ స్థిరపడటానికి సాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడుతల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఇక కేరళ, పుదుచ్చేరి, అస్సాంలో ఈ నెల 9న పోలింగ్ ముగిసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈ నెల 23న జరుగనుంది. ఈ అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు మే 4న విడుదల కానున్నాయి.

# రెండేండ్లలోపు పిల్లలకు దగ్గు సిరప్ నిషేధం?

**న్యూఢిల్లీ: ఏప్రిల్ 11( మహాప్రభ)**
పిల్లల దగ్గుముందు సిరప్‌లు, జలుబు మందులు వాడకంపై నిబంధనలు కఠినతరం చేయాలని కేంద్రం భావిస్తున్నది. దగ్గు మందు సిరప్, జలుబు మందులను రెండేండ్ల లోపు పిల్లలకు వైద్యులు సూచించకుండా, ఐదేండ్లలోపు పిల్లలు వాడకుండా కేంద్ర ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. కల్తీ దగ్గు మందు సిరప్‌లు వాడటం వల్ల భారత్ సహా పలు దేశాల్లో చిన్న పిల్లల మరణాలు నమోదు కావటం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన రేకెత్తించింది.దీనిపై ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్ (ఐపీసీ) డ్రాఫ్ట్ నిబంధనలను రూపొందించింది. వీటి ప్రకారం వైద్యులు, ఫార్మాసిస్టులు సురక్షితమైన ప్రిస్క్రిప్షన్ పద్ధతులు అనుసరించాలి.



# ఇరాన్‌కు చైనా గగనతల రక్షణ వ్యవస్థ

**న్యూఢిల్లీ: ఏప్రిల్ 11( మహాప్రభ)**
అమెరికాతో భీకర యుద్ధం సాగిస్తున్న ఇరాన్‌కు 'గగనతల రక్షణ వ్యవస్థ'ను అందించేందుకు చైనా సిద్ధమవుతున్నదట. రాబోయే కొద్ది వారాల్లో అత్యంత అధునాతన గగనతల రక్షణ వ్యవస్థను ఇరాన్‌కు చైనా సరఫరా చేయవచ్చునని యూఎస్ నిఘా వర్గాలు అంచనా వేశాయంటూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.దీని ప్రకారం, తక్కువ ఎత్తు, దూరం నుంచి దూసుకొచ్చే క్షిపణులను కూల్చటమన్నది ప్రస్తుత యుద్ధంలో కీలకంగా మారింది. ఈ తరహా దాడుల్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా డిజైన్ చేసిన 'మ్యాన్‌పాడ్స్'ను ఇరాన్‌కు చైనా అందించబోతుందట. సైనికుడు తన భుజంపైన 'మ్యాన్‌పాడ్స్'ను మోస్తూ క్షిపణులను కూల్చవచ్చు.



# నో పొల్యూషన్ సర్టిఫికెట్ లేదని ఈవీకి జరిమానా!



**జైపూర్ ,ఏప్రిల్ 11( మహాప్రభ)**
రాజస్థాన్‌లోని నాగౌర్‌లో ఓ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఇటీవల ఒక విద్యుత్తు కారుకు కాలుష్య నియం త్రణ ధ్రువీకరణ పత్రం లేదని జరిమానా విధించారు. ఇదేమి చోద్యమని నెటిజన్లు ఆయనపై తీవ్ర విమర్శలు గుప్పించడంతో పోలీస్ శాఖ స్పందించి.. దీనిపై దర్యాప్తు జరిపి సదరు జరిమానాను రద్దు చేస్తామని పేర్కొన్నది.ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయిన వీడియో ప్రకారం.. ఓ టాటా టియాగో ఈవీ కారుకు విండ్‌షీల్డ్ షేడ్స్ లేవని ఓ ఏఎస్సై ఆ కారును ఆపి రూ.200 జరిమానాగా విధించారు. అయితే వాహన కాలుష్యం నియంత్రణలో ఉందని తెలిపే పీయూసీ సర్టిఫికెట్ లేదనే కారణంతో రూ.1,500 జరిమానా అదనం గా విధించారు. తనది విద్యుత్తు కారని.. దానికి ఆ ధ్రువీక రణ పత్రం అవసరం లేదని కారు యజమాని వాదించినా ఏఎస్సై వినిపించుకోలేదు. అయితే దీనిపై రాజస్థాన్ పోలీస్ విభాగం స్పందిస్తూ.. ఆ జరిమానా పొరబాటున జారీ అయ్యి ఉండొచ్చని తెలిపింది. కేంద్ర మోటార్ వాహనాల నిబంధనలు, 1989 ప్రకారం విద్యుత్తు వాహనాలకు కాలు ష్య నియంత్రణ తనిఖీల నుంచి మినహాయింపు ఉంది.

# తేలిపోయిన సన్‌రైజర్స్ బౌలర్లు !

మొదటి తరువాయి



స్థానంలో నిలిచింది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 28 బంతుల్లో 74 రన్స్ చేశాడు. సన్ రైజర్స్ భారీ స్కోరు చేయడంతో విజయంపై ధీమాగా ఉంది. కానీ సన్ రైజర్స్ బౌలర్లు మాత్రం పంజాబ్ కింగ్స్ బ్యాటర్ల ముందు తేలిపోయారు. పవర్ ప్లేలోనే మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పేశారు ఆ జట్టు బ్యాటర్లు. సన్ రైజర్స్ హైదరాబాద్ పవర్ ప్లేలో 105/1 చేయగా.. పంజాబ్ కింగ్స్ కూడా ధాటిగా బదులిచ్చింది. పవర్ ప్లే ముగిసే సరికి 93/0తో నిలిచింది. ప్రియాన్ష్ ఆర్యా 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. ప్రభ్ సిమ్రాన్ సింగ్ (25 బంతుల్లో 51 రన్స్) కూడా సత్తాచాటడంతో పంజాబ్ ఆధిపత్యం చలాయించింది. ప్రియాన్ష్ (20 బంతుల్లో 57 పరుగులు) ఔట్ అయిన తర్వాత శ్రేయస్ అయ్యర్ బాధ్యత తీసుకున్నాడు. 33 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచి జట్టుకు విజయాన్ని అందించాడు. పంజాబ్ కింగ్స్ 18.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ టోర్నీలో మూడో విజయాన్ని సాధించింది. శివంగ్ కుమార్ మినహా సన్ రైజర్స్ బౌలర్లంతా దారుణంగా విఫలమయ్యారు. శివంగ్ 4 ఓవర్లలో 33 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. జయదేవ్ ఉనద్కత్ 3 ఓవర్లు వేసి 40 పరుగులు, ఎషాన్ మలింగ 3 ఓవర్లలో 46 పరుగులు, హర్షల్ పటేల్ 2 ఓవర్లలో 39 పరుగులు సమర్పించుకున్నారు. దీంతో సన్ రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 2026లో మూడో ఓటమిని చవిచూసింది.

## బెంగాల్‌లో తృణమూల్‌కు ఓటమి భయం

మొదటి తరువాయి

కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## 200కు పైగా సీట్లలో గెలుస్తున్నాం

మొదటి తరువాయి

మంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'ప్రజలకు మా పార్టీ పట్ల అపారమైన ప్రేమ, నమ్మకం ఉన్నాయి. సెక్యులర్ ప్రొగ్రసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లలో గెలిచి ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని స్టాలిన్ తెలిపారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల వ్యవహారంలో ఈసారి సంక్లిష్టంగా మారడంపై అడిగినప్పుడు, సీట్ల కేటాయింపు విషయంలో అలాంటివి మామూలేనని, అయితే చర్చలు సుహృద్భావ వాతావరణంలో ముగిసాయని చెప్పారు. కూటమిలోని నేతలు, కార్యకర్తలు సమష్టిగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని చెప్పారు. 2019 నుంచి తమ కూటమి మరింత బలపడిందని, మరిన్ని పార్టీలు వచ్చి చేరాయని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పుదుచ్చేరిలోనూ తమ కూటమి గెలుపు సాధిస్తుందని చెప్పారు. ఏప్రిల్ 9న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ముఖ్యమంత్రి కుటుంబం పవర్ సెంటర్‌లా వ్యవహరిస్తోందంటూ అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిస్వామి ఆరోపణలను స్టాలిన్ కొట్టివేశారు. పళనిస్వామి కట్టుకథలపై తాను స్పందించాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలపై పళనిస్వామి చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, పొల్లాచ్చి లైంగిక దాడుల ఘటన పళనిస్వామి సారథ్యంలోని అన్నాడీఎంకే అవకతవకల పాలనకు ఒక నిదర్శనమని, అప్పటి మహిళా ఐపీఎస్‌పై కూడా లైంగిక వేధింపులు జరిగాయని చెప్పారు. మహిళల భద్రతపై కానీ, శాంతిభద్రతలపై కానీ పళనిస్వామికి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. తమిళనాడును గుట్కా గిడ్డంగిగా ఆయన మార్చారని, తాము అధికారంలోకి వచ్చాక కఠిన చర్యలు తీసుకుని గుట్కా సహా మాదకద్రవ్యాలను తుడిచిపెట్టామని, కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉద్యోగాలు చేసే మహిళల భద్రతకు హాస్టళ్లు ఏర్పాటు చేశామని, మహిళలపై నేరాలకు కఠిన చర్యలు అమలయ్యేలా సంబంధిత చట్టాలలో మార్పులు చేశామని స్టాలిన్ చెప్పారు. తమిళనాడులో వర్కింగ్ ఉమెన్స్ ఎక్కువనీ, వారి భద్రతకు తాము భరోసాగా ఉన్నామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో దేశంలోనే తమిళనాడు నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు.

## ఎన్నికల కమిషన్‌తో బిజెపి కుమ్మక్కు

మొదటి తరువాయి

ఫలితాలు తమకు అనుకూలంగా ఉండేలా ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే ఆలోచనలో కూడా ఉన్నారని అన్నారు. ఎస్ఐఆర్ పక్రియ కారణంగా 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. తొలగించిన 90 లక్షల మంది ఓటర్లలో 60 లక్షల మంది హిందువులు, 30 లక్షల మంది ముస్లింలు ఉన్నారు. బెంగాలీ మాట్లాడినంత మాత్రమే మనం భారతీయులం కాదా? నిరంతరం పౌరసత్వం నిరూపించుకోవాలా?' అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామంటూ బీజేపీ ఎన్నికల హామీపై మాట్లాడుతూ, ఈ చర్యను వెనుకబడిన వర్గాలపై నేరుగా దాడి చేసేందుకు, ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కొల్లగొట్టేందుకు జరుపుతున్న దాడిగా ఆమె పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో యూసీసీని అమలు చేసేది లేదన్నారు. రాష్ట్రంలో వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చి.. ఢిల్లీలో బీజేపీకి ఉద్వాసన పలుకుతామని, ఆ వెంటనే యూసీసీని రద్దు చేస్తామని మమత స్పష్టం చేశారు.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

మొదటి తరువాయి

జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి



చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝునాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్య్రం÷-ర రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

మొదటి తరువాయి

ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ,యోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56 మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# ఎప్పుడు ఎన్నికలొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలే

మొదటి తరువాయి

అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుంటున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెళ్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తద్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటి తరువాయి

జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.


## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

మొదటి తరువాయి

ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

## యూపీఐ పేమెంట్స్‌కు పదేళ్లు పూర్తి..

మొదటి తరువాయి




21.70 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. వీటి విలువ రూ.28.33 లక్షల కోట్లు. దేశంలోని మొత్తం రిటైల్ డిజిటల్ లావాదేవీల్లో 81 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. ప్రారంభమైన నాటి నుంచి లావాదేవీల పరిమాణంలో 12,000 రెట్లు, విలువలో 4,000 రెట్లకు పైగా వృద్ధిని యూపీఐ నమోదు చేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ సైతం యూపీఐని ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపుల వ్యవస్థగా అభివర్ణించింది. కేవలం లావాదేవీల సంఖ్యకే పరిమితం కాకుండా యూపీఐ సామాన్యుడి జీవితంలో కూడా భాగమైంది. ఆటోరిక్షా డ్రైవర్ల నుంచి వీధి వ్యాపారులు, గ్రామీణ మార్కెట్ల వరకు యూపీఐ సేవలు విస్తరించాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య, అధికారిక, అనధికారిక ఆర్థిక వ్యవస్థల మధ్య అంతరాన్ని తగ్గించి, ఆర్థిక సమ్మిళితత్వానికి మార్గం వేసిందని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది. భారత యూపీఐ వ్యవస్థ పనితీరు, భద్రత, వేగాన్ని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ లాంటి అంతర్జాతీయ సంస్థలు ప్రశంసించాయి. ప్రస్తుతం యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్ సహా 8 దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యూపీఐ లైట్, యూపీఐ ఆటోపే, క్రెడిట్ ఆన్ యూపీఐ వంటి కొత్త సేవలను కూడా అందుబాటులోకి తెచ్చారు. దశాబ్ద కాలంలోనే దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ, నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలవడం గమనార్హం.

# సంపాదకీయం

## ఆత్మరక్షణలో కాంగ్రెస్ !



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా బిఆర్ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేకపోయారు. ఇది యాధృచ్చికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది.మంత్రులం దరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా...ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తదో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములకు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్‌సైన్యంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు ఙూజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శుక్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు కంగుతిన్నారు. ఏదో అనుకుంటో ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు.ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు తాళ్లు పట్టుకొని గేటుకు అడ్డుగా రక్షణ వలయంగా నిల్చున్నా రైతులు లెక్క చేయలేదు.ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ ముందుకు తోసుకుంటూ వెళ్లారు. లోపలి వైపు ప్రైవేట్ సైన్యం గేటును అదిమిపట్టినా రైతులు పట్టువీడకపోవడంతో ఒక్కసారిగా గేటు తెరుచుకుంది. దీంతో పదుల సంఖ్యలో రైతులు లోపలికి వెళ్లి బౌన్సర్లను తరిమికొట్టారు. ఒకేసారి పెద్ద ఎత్తున రైతులు రావడంతో బౌన్సర్లు భయంతో భూముల్లోకి పరుగులు తీశారు. రెండేండ్లుగా తమల్ని తమ భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న బౌన్సర్లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు వారిని ఉరికించారు. ఈ క్రమంలో కొంతమంది బౌన్సర్లు గుంతల్లో పడిపోగా మరికొందరిని రైతులు పట్టుకొని దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయితే ఎవరిపైనా దాడులు చేయొద్దని విశారదన్ మహరాజ్ వచ్చి రైతుల్ని వారించి, బౌన్సర్లను అక్కడినుంచి పంపించారు. ఆ తర్వాత రైతులు భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్ కంపెనీలు ధ్వంసం చేసిన బోర్లను, బావులను పూడ్చిన తీరును విశారదన్ మహరాజ్‌కు చూపించారు. పొలాల కోసం వేసుకున్న పైపులను కూడా ధ్వంసం చేశారని, కాలువలను లేకుండా చేశారని, కరెంటు వైర్లను తగులబెట్టారని రైతులు వాటిని చూపుతూ ఆవేదన చెందారు. చాలాకాలం తర్వాత పొలాల్లోకి వెళ్లినందుకు రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు. మొన్న వట్టినాగుల పల్లి, ఇవాళ నాదర్‌గుల్ భూముల విషయంలో ప్రభుత్వం తీరుపై అనుమానాలు ఉన్నాయి. వీటిపై నిజాలు చెప్పాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది.

# ఘనంగా జరిగిన జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ ఏప్రిల్ 11( మహాప్రభ)**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జోతిబా పూలే అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శనివారం డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనది అని ఆయన అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మ గౌరవం, సమ సమాజ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని అభివర్ణించారు.ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదాం అని ఆయన అన్నారు.అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషి, సమ సమాజ పునర్నిర్మాణం కోసం మొట్టమొదట పునాదులు వేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అన్నారు. ప్రతి ఏడాది పూలే జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశంలో సబ్బండ కులాల సామాజిక మార్పు కోసం తన జీవితకాలాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు లింగ వివక్షతను రూపుమాపేందుకు విశేష కృషి చేశారన్నారు. పూలే ఆశయ సాధన కోసం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల విద్యా ప్రమాణాలను పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, ఎర్రగుంటపల్లి సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రావు, గొడుగు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధోనియాల గ్రామంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**దేవరకొండ ఏప్రిల్ 11( మహాప్రభ )**
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి పరిధిలోని ధోనియాల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగినాయి. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశానికి ఒక ఆదర్శప్రాయుడని సామాజిక తత్వవేత్త ,సాంఘిక సంఘ సంస్కర్త, సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని అంటరానితనం కోసం మానవులందరూ సమానమే అని అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసినారు సతీ సాగమనం వితంతు పునర్వివాహం వంటి కార్యక్రమాలను తీసుకొచ్చినటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఆదర్శంగా తీసుకొని సర్వసభ్య సమాజం కోసం బహుజనులందరూ కృషి చేయాలని బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి ప్రసాద్. మాజీ సర్పంచ్ గుండాల యాదయ్య. సహదేవులు. వెంకన్న. జంగయ్య. దాసరి నారాయణ. రెడ్డి శ్రీను. సైదులు. యాదగిరి. కృష్ణయ్య. కొండలు. రామకృష్ణ. గిరి. బోడ ఈ దయ. బోడ నిరంజన్. బత్తుల సురేష్. నరసింహ. మేకల మహేష్. గుండాల శ్రీను. ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

---

# శ్రమదోపిడికి నిరసనగా కదంతొక్కిన 'కరెంటోళ్లు'...!



సమాజానికి వెలుగులు పంచేందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి,విధి నిర్వహణే ఆరాధ్య దైవంగా భావిస్తూ, రాత్రింబవళ్ళు నిరంతరం శ్రమించే కరెంటోళ్లు తమ సమస్యల పరిష్కారానికై కదంతొక్కారు. శ్రమ దోపిడి నుండి విముక్తి కల్పిస్తూ,సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ప్రభుత్వాన్ని నిలదీసేందుకు పోరుబాట పట్టారు. తెలంగాణలోని విద్యుత్ సంస్థలైన జెన్కో,ట్రాన్స్ కో, ఎస్పిడిసిఎల్,ఎన్పిడిసిఎల్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు తమ హక్కుల సాధన సమ్మె తప్ప ఇతర మార్గం లేదంటూ 9సంఘాలు ఏకతాటిపైకి వచ్చి,జేఏసిగా ఏర్పడి ఉమ్మడి పోరుకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం సుమారుగా 19061ఆర్టిజన్లుగా సేవలను అందిస్తుండగా, అందులో ట్రాన్స్ కోలో సుమారుగా 3769, జెన్ కోలో 3583, ఎస్పిడిసిఎల్ లో 8244, ఎన్పిడిసిఎల్ లో 3465 మంది ఉన్నారు.

**అరకొర వేతనం,అందని సహకారం**

విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులందరికీ ఒకే రకమైన సర్వీస్ నిబంధనలు వర్తింపజేస్తూ ఆర్టిజన్,అన్ మ్యాన్డ్,స్పాట్ బిల్లర్ల సమస్యలు పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్టిజన్ల కన్వర్షన్లపై ఆయా విద్యుత్ కార్మిక సంఘాలు గత 8ఏళ్లుగా నిరంతరంగా అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు వారి అభ్యర్థనను తోసిపుచ్చుతూనే ఉన్నాయి. అలాగే అన్ మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి, ఏపిఎస్ఈబి నిబంధనలు వర్తింపజేస్తూ, గృహ జ్యోతి పథకం ద్వారా బిల్లింగ్ కార్మికులను ఆదుకోవాలి. పీస్ రేట్ కార్మికులకు జీవో నెం.11ప్రకారం కనీస వేతనాలు అమలు చేస్తూ 30 రోజుల పని కల్పించాలి. ఆర్టిజన్లను విద్యార్హత ఆధారంగా ఉద్యోగ భద్రత కల్పిస్తూ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులందరికీ పనికి తగిన వేతనం అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**మంత్రి భట్టి ఇచ్చిన హామీని అమలు చేయాలి**

విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్,అన్ మ్యాన్డ్, డిస్ట్రిబ్యూషన్ వర్కర్,బిల్ కలెక్టర్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి, నాటి సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేస్తామని,అన్ మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి, వివిధ రకాల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామిని అమలు చేస్తూ,వేలాది విద్యుత్ కార్మిక కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలి.



ఈదునూరి మహేష్
ఎంసిజె( జర్నలిజం)
సీనియర్ జర్నలిస్ట్
సెల్ : 9949134467

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురి

-ఇద్దరి తలకి తీవ్ర గాయాలు
-అంబులెన్స్ సాయంతో ఆస్పత్రి కి తరలింపు



**గాంధారి ఏప్రిల్ 11 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుడిమెట్ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన ఘటన చోటు చేసుకుంది. 108 అంబులెన్స్ సాయంతో ఆస్పత్రి కి తరలించారు. భీమయ్య, రోడ్డుపై నడుస్తూ పోచయ్య వ్యక్తి ద్విచక్ర వాహనం రోడ్డుపై అదుపుతప్పి భీమయ్యకు, తలకు తీవ్ర గాయాలు అయ్యాయని పోచయ్యకు, గాయాలు ఇద్దరికి ఈ ఆర్ సి పి డాక్టర్ సలహాతో మెడ పట్టి వేసి నొప్పి తాగుటకు ఇంజెక్షన్స్ ఇచ్చి రక్తం ఆగేలా పట్టి కట్టి కామారెడ్డి జిల్లా ఆస్పత్రికి కి తరలించారు. ఈఎంటి సురేష్ పైలట్, నరేష్, తెలిపారు.

# బాల వికాస్ ఆధ్వర్యంలో చెరువులు కుంటలు ఫామ్ ఫౌండ్ పునరుద్ధరణ



**శివంపేట, ఏప్రిల్ 11 (మహాప్రభ):**
శివ్వంపేట మండలం గంగాయిపల్లి గ్రామంలో బాల వికాస్ స్వచందా సంస్థ ద్వారా చెరువులు కుంటలు మరియు ఫామ్ ఫౌండ్ పునరుద్దరణ కార్యక్రమాన్ని శివంపేట మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు తాటి నవీన్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని వీటివల్ల ఎన్నో రకాల లాభాలు మరియు నీటి సమస్య లేకుండా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాటి పవన్ కుమార్ గుప్తా మాట్లాడుతూ బాల వికాస్ సంస్థ చేసే సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తుంది అని కొనియాడారు. అందరూ అర్హులైన రైతులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు ఈ లాంటి సేవలకు మా సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు ఈ కార్యక్రమం లో తాటి పవన్ కుమార్ గుప్తా, మన్నే సాధనందం, వడ్ల స్వామి, వడ్ల పద్మచారి గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిల్లలకు తల్లిపాలు శ్రేష్ఠమైనవి

-తల్లి బిడ్డకు మొదటి గురువు
-సూపర్ వైజార్ భారతి



**గాంధారి, ఏప్రిల్ 11 (మహాప్రభ)**
గాంధారి మండల మాధవపల్లి అంగన్ వాడీ కేంద్రంలో 8వ జాతీయ పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున గర్భి స్త్రీలకు ఏఎన్ ఎంఎస్, ఆరోస్వపరీక్షలు నిర్వహించారు. గర్భినాలు, బాలింతలు తీసుకోవల్సిన జాగ్రత్తలు, పోషక ఆహారం గురించి మరియు 1000 రోజుల గురించి, పాలిచ్చే తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యత మరియు 6 నే లల వరకు కేవలం తల్లిపాలే యివ్వాలని తెలియ చేయడం జరిగింది. గర్భదారణ సమయం నుండి 2 సంవత్సరాల పిల్లల వరకు 1000 రోజుల వరకు బ్రెయిన్ డెవలప్ మెంట్ 80 %, జరుగుతుందని, తల్లే బిడ్డకు మొదటి గురువు అని, అన్నారు. ఈకార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ భారతి, ఏఎన్ ఎంఎస్ దేవి, సునీల, అంగనవాడీటీచర్లు సునిత, అనిత, అణాలు గంగామని, సుజాత, గర్భినీట, బాలింతలు ఇతరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం
## వైద్య శిబిరానికి ప్రజల స్పందన.



**గాంధారి,ఏప్రిల్ 11: (మహాప్రభ)**
గాంధారి మండలం తిప్పారం గ్రామంలో రోగులను పరిశీలిస్తున్న వైద్యులు శనివారం మల్లారెడ్డి నారాయణ దవాఖాన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు శిబిరానికి హాజరైన గ్రామస్తులను పరిశీలించి వారికి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమోద మాధవరావు, ఉప సర్పంచ్ శ్రావణ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## దేవరకొండలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు




**దేవరకొండ ఏప్రిల్ 11( మహాప్రభ )**
దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగినాయి. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించినారు ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశానికి ఒక ఆదర్శప్రాయుడని సామాజిక తత్వవేత్త ,సాంఘిక సంఘ సంస్కర్త, సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని అంటరానితనం కోసం మానవులందరూ సమానమే అని అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసినారు సతీ సాగమనం వితంతు పునర్వివాహం వంటి కార్యక్రమాలను తీసుకొచ్చినటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఆదర్శంగా తీసుకొని సర్వసభ్య సమాజం కోసం బహుజనులందరూ కృషి చేయాలని బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, ఆర్.బి రాథోడ్, పున్న బిక్షమయ్య, నరసింహ ,శివ, నటువ సుధాకర్ ,పాండురంగ చారి, వనం చంద్రకళ,లైబ్రేరియన్ శారద, యాదయ్య చారి తదితరులు పాల్గొన్నారు

## రామాయంపేటలో ఘనంగా జ్యోతిబాపూలే 200 జన్మదినం



**రామాయంపేట మార్చి 11 మహాప్రభ**
మహాత్మ జ్యోతిబాపూ లే గారి 200 జన్మదినం సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోగల పూలే విగ్రహాలకు ముఖ్య అతిథి మున్సిపల్ చైర్ పర్సన్ గాజవాడ లావణ్య నాగరాజు. ఈ కార్యక్రమంలో మరియు సీనియర్ నాయకులు అబ్రబోయిన గంగారాములు తదితరులు మరియు శ్రీనివాస్ అశ్విని . మరియు రామాయంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు. మరియు ముదిరాజ్ పెద్దమనుషులు పాల్గొన్నారు.పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం పద్మ దేవేందర్ రెడ్డి.



**మెదక్ జిల్లా -11ఏప్రిల్ (మహాప్రభ )**
మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి సహోదరుడు శేరి. చిన్నంరెడ్డి శ్రీవేణి దంపతుల పుత్రిక శ్రీనిభ వివాహం ప్రశాంత రెడ్డితో శనివారం హైదరాబాదులోని మియాపూర్ క్రాస్ రోడ్ లో నరెన్ నక్షత్ర కన్వెన్షన్ ( నరేన్ గార్డెన్స్) అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వీరి పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు యామి రెడ్డి, మహిపాల్ రెడ్డి, లింగా రెడ్డి,నాయకులు కొత్త. వెంకటేశం,కిష్ట గౌడ్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే గారి ఆశయాసాదానకై పనిచెయ్యాలి...

-ఎర్ర కృష్ణ జాంభవ్



**దేవరకొండ ఏప్రిల్ 11( మహాప్రభ)**
దేవరకొండ పట్టణంలో స్థానికంగా ఉన్న కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే గారి 199వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళి అర్పిస్తూ, ఈ సందర్భంగా DYJAC రాష్ట్ర చైర్మన్, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే గారు సమాజంలో ఉన్న అసమానతలపై అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం , విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సామజిక సంఘ సంస్కర్త, మానవతావాది, మహాత్మా జ్యోతిరావు పూలే గారి అని వారిని స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం పనిచేయాలని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిమడుగు రామస్వామి, కొమ్ము రాజశేఖర్, జున్నిద్దయ్య, కేతావత్ శంకర్ నాయక్, రమేష్ నాయక్, గోవర్ధన్, పరమేష్, బొడ్డు ఆంజనేయులు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్త సామాజిక సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే

**గాంధారి ఏప్రిల్ 11, (మహాప్రభ)**
గాంధారి మండల శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధారి మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబాపూలే 11 ఏప్రిల్ 1827న మహారాష్ట్రలో జన్మించారని ప్రజలకు ఉచిత విద్యను అందించారని సత్యశోధక సమాజాన్ని స్థాపించి అంటరానితనం నిర్మూలనకు సమసమాజ స్థాపనకు కృషి చేశారని నేడు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఎం జె పి గురుకులాల స్థాపన జరిగిందని కొనియాడారు. జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గాంధారి ప్రభుత్వ ఆరోగ్య ఆసుపత్రిలో డాక్టర్ తో కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ






కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల అధ్యక్షులు నేరెళ్ల సంతోష్, ఉపాధ్యక్షులు చీమలవార్ శ్రీనివాస్, సెక్రటరీలు నస్కంటి రవి, సామల రాజు, టౌన్ ఉపాధ్యక్షులు తాటిపాముల శివకుమార్, సెక్రటరీలు ఆరెకటిక మోతిలాల్, తూర్పు రమేష్, యూత్ అధ్యక్షులు సిందే నితిన్ కుమార్, ఉపాధ్యక్షులు పనకంటి నవీన్, సెక్రటరీ తాటిపాముల సత్యం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆకుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ



**దేవరకొండ ఏప్రిల్ 11( మహా ప్రభ )**
దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామానికి చెందిన పసునూరి శ్రీను - పారిజాత ల మొదటి కుమార్తె వివాహ వేడుకలలో తెలుగుపల్లి సర్పంచ్ చాట్ల రాములు, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట నారిమల్ల అంజయ్య, మైనంపల్లి ప్రవీణ్, ఇమ్మారాసు గిరి,ఇమ్మారాసు వెంకటయ్య, దగ్గు లింగం,ఇమ్మారాసు రమేష్, ఏట్టెల్లి వినోద్, వెంకటేష్, వెంకటయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఉపాధి హామీ పనులు ప్రారంభం



**శివంపేట, ఏప్రిల్ 11(మహాప్రభ):**
శివంపేట మండలం పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో ఉపాధి హామీ పథకం రెండో విడత పనులను శనివారం గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ ప్రారంభించారు. గ్రామంలో కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉపాధి హామీ పథకం ఒక వరమని పేర్కొన్నారు. గ్రామంలోని కూలీలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మెరుగుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కార్మికులు మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరానికీ అతిథి అధ్యాపకులను కొనసాగించాలి: ప్రిన్సిపాల్‌కు వినతి




**దేవరకొండ ఏప్రిల్ 11( మహాప్రభ)**
దేవరకొండలోని ఎం.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు తమ సర్వీసును వచ్చే విద్యా సంవత్సరం (2026-27)లో కూడా కొనసాగించాలని కోరుతూ శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అతిథి అధ్యాపక సంఘం అధ్యక్షులు బి. సురేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అతిథి అధ్యాపకులకు నెలకు రూ. 50,000 వేతనంతో పాటు 12 నెలల కన్సాలిడేట్ జీతాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రతి సంవత్సరం ఎటువంటి ఆటంకం లేకుండా సర్వీసును ఆటో రెన్యువల్ చేసే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అతిథి అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తమ ఉద్యోగ భద్రతకు హామీ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అతిథి అధ్యాపక సంఘం ఉపాధ్యక్షులు ఉ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. శ్రీను, కోశాధికారి పి. కొండల్, కార్యదర్శి ఎం. జగపతిబాబు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. శ్రీనివాస్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

### మెగా రక్తదాన శిబిరంలో నాయకోటి పవన్ కుమార్ పాల్గొన్నారు.





**కొత్తపేట -11 ఏప్రిల్ (మహాప్రభ)**
ఎల్ బి నగర్ లోని పద్మ పూజిత ఫైనాన్స్ కార్యాలయంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో కొత్తపేట్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం ప్రాణాలను కాపాడే మహత్తర సేవ అని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మ పూజిత ఫైనాన్స్ కలెక్షన్ మేనేజర్ షేక్ అబ్దుల్ కరీం , శివకుమార్ , రామస్వామి మరియు బీజేపీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ , కొత్త తిరుమల , వెంకట్ రెడ్డి , గట్టు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ విద్యుత్ ధర్నాకు బయలు దేరిన
# నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**మెదక్ జిల్లా -11ఏప్రిల్(మహాప్రభ ).**



తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవిఏఈ జెఏసి) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం రోజు కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటిపిఎస్) పాల్వంచకు బయలు దేరివెళ్తున్న మెదక్ జిల్లాకు చెందిన జెఏసి నాయకులను మార్గమధ్యలో జూలూరుపాడు పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు టీవీఏఈ జేఎసి జాయింట్ సెక్రటరీ బి.చంద్ర భానప్ప తెలిపారు.ఈసందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో ఫోన్ లో మాట్లాడుతూ శాంతి యుతంగా సమ్మెకు వెళ్తున్న తమను పోలీస్ లు అరెస్టు చేయటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం,విద్యుత్ యాజమాన్యం ఆర్టిజన్ల సమస్యలను తీర్చక పోవడమే గాకుండా అక్రమంగా అరెస్టు చేయటం ఎంత వరకు సమంజసమని దుయ్యబట్టారు.గత నాలుగు రోజులుగా అన్ని డివిజన్ కార్యాలయాల ముందు తమ న్యాయ పరమైన డిమాండ్లను తీర్చాలని అడిగినందుకు మమ్మల్ని అడ్డుకోవటం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు గత 20 సం.గాచాలీ చాలని జీతంతో వెట్టి చాకిరీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రనక,పగలనక,ఎండనక,వాననక వినియోగ దారులకు 24 గం.ల నాణ్యమైన విద్యుత్ ను అందిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ కార్మికులను అరెస్టు చేయటం విడ్డూరంగా ఉందన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం తక్షణమే జెఏసి నేతలతో చర్చలు జరిపి తమ న్యాయ పరమైన కోర్కెలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సోమ శేఖర్, వసీం,విజయ్, నారాయణ గౌడ్,రంజిత్,రాజు తదితరులు ఉన్నారు.అరెస్టు చేసిన వారిని సాయంత్రం స్వంత పూచీకత్తుపై వదిలిపెట్టారు.

# విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**మెదక్ డివిజన్ కార్యాలయం ముందు ఆర్టిజన్ల నిరవధిక సమ్మె.**

**మెదక్ జిల్లా,11ఏప్రిల్(మహాప్రభ ).**




: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెదక్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు నాలుగవ రోజైన శనివారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈ జెఏసి) పిలుపు మేరకు ఆర్టిజన్లు నిరవధిక సమ్మె నిర్వహించారు.ఈసందర్భంగా ఆర్టిజన్ లు మాట్లాడుతూ ఆర్టిజన్లకు నిబంధనల ప్రకారం ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని,2026 పిఆర్సి,మెడికల్ లీవులు మంజూరు,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.గ్రేడ్ చేంజ్ పీస్ రేటు కార్మికులకు,అన్ మ్యాన్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పోల్ టు పోల్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. వినియోగదారులకు 24గంటలు నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్నా,తాము మాత్రం చాలీ చాలని జీతంతో జీవితాలను నెట్టు కొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనారాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం కల్పించుకుని తమకు రావాల్సిన న్యాయ పరమైన హక్కులను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఆర్టిజన్ల సమ్మెకు మద్దతుగా 1104 యూనియన్ మెదక్ డివిజన్ అధ్యక్షులు రాశీపురం నాగేష్ హాజరై మాట్లాడుతూ ఆర్టిజన్ల సమ్మె న్యాయ పరమైనదేనని,వారికి పూర్తి హక్కులు కల్పించేవరకు పోరాటం ఆగదన్నారు.మన డిమాండ్ అన్ని పూర్తి స్థాయిలో నెరవేర బోతున్నాయన్నారు. యాజమాన్యం రాష్ట్ర జెఏసి నాయకులతో చర్చించిన తర్వాతనే సమ్మె పూర్తిగా ఎత్తివేసి విధులకు హాజరవుదామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మన యూనియన్ ఏ పిలుపు ఇచ్చినప్పటికీ అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఆర్టిజన్లు ఎన్ని రోజుల సమ్మెకైన సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా ఆర్టిజన్లు ప్రణీత,స్వప్న, జ్యోతి,సుమలత, మానస,నాగమణి జెఏసి నాయకులు జంగం శరత్, శ్రీశైలం,శ్రీనివాస్, నాగరాజు,రమావత్ హరినాయక్,వెంకటచారీ, మొగులయ్య,రాజు గౌడ్, మోహన్,బాబునాయక్, శంకరప్ప,పరశురామ్, నర్సింలు,సుధాకర్, సాయిలు,యాదగిరి,సూర్య రమేష్,శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. నాలుగవ రోజు డివిజన్ కార్యాలయం ముందు కార్మికుల వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు.

# బడుగుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే.

**-మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు..**

**మెదక్ జిల్లా.11ఏప్రిల్ (మహాప్రభ )**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు అభివర్ణించారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎం. గంగాధర్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లతో కలిసి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాధిక భూపతి రాజు మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్యనే శక్తివంతమైన ఆయుధంగా భావించిన మహనీయుడు పూలే అని తెలిపారు. విద్యాభివృద్ధి కోసం పాఠశాలలు స్థాపించడం, స్త్రీ విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడడం, వితంతు పునర్వివాహానికి నాంది పలకడం వంటి అనేక సామాజిక సంస్కరణలు చేపట్టారని వివరించారు.గౌతమ బుద్ధుడు మొదటి సామాజిక విప్లవకారుడిగా, తరువాత కాలంలో మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్తగా అవతరించి బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. నిమ్న వర్గాల అభివృద్ధికి విద్య అత్యవసరమని ముందుగానే గుర్తించి దానికి ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. పూలే దంపతులు తమ జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేశారని కొనియాడారు. పూలే తన భార్యకు విద్యాబుద్ధులు నేర్పించి, సావిత్రిబాయి పూలేను భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిపారని తెలిపారు. ఆమె స్ఫూర్తితోనే నేటి మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.

ఎందరో మహానుభావులు మహాత్మ జ్యోతిబా పూలేను తమ గురువుగా భావించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు హరిత, అరుణ, శివరామకృష్ణ, సంపత్, నర్సింలు, నాయకులు భూపతి రాజ్, సయ్యద్ ఉమర్, వెంకటనారాయణ, సిద్ధిరాములు, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు
# పూలే జయంతి వేడుకలు.

**-సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం.**
**-మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను ఆచరించాలి**
**-తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని తమ ఆటపాటలతో సభా ప్రాంగణాన్ని ఉత్తేజపరిచారు**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా.సింగ్.**

**మెదక్ జిల్లా -11ఏప్రిల్ (మహాప్రభ )**




శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో అదరపు కలెక్టర్ నగేష్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ , వివిధ కుల సంఘాల నాయకులలతో కలిసి కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి శ్రమించి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు.దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రస్తుత ప్రభుత్వానికి మార్గదర్శకమని అన్నారు.

అంతకుముందు వివిధ కుల సంఘాల నాయకులు జ్యోతిబాపూలే గొప్పదనాన్ని వివరిస్తూ వక్తలు తమ సందేశాన్ని విన్నవించారు.

ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దొంతి నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే మహాప్రభ హెడ్ ఆఫీస్‌కు విచ్చేసిన మహేశ్వరం కృష్ణయ్య.

**- ఘనంగా సన్మానించిన మహాప్రభ అధినేత ( ఆరుహి గ్రూప్ చైర్మన్ ) Mr.నక్క రాజు**




**హైదరాబాద్ - ఏప్రిల్ 11 ( మహాప్రభ )**

ప్రముఖ సామాజిక వేత్త మహేశ్వరం కృష్ణయ్య ఈరోజు 'నమస్తే మహాప్రభ' దినపత్రిక ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. పత్రికా కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు యాజమాన్యం మరియు సిబ్బంది సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, మహాప్రభ పత్రికా అధినేత మరియు ఆరుహి గ్రూప్ (Aruhi Group) చైర్మన్ Mr.నక్క రాజు కృష్ణయ్య ని ప్రత్యేకంగా కలిశారు. సమాజ సేవలో కృష్ణయ్య అందిస్తున్న సహకారాన్ని కొనియాడుతూ, మీ.నక్క రాజు ఆయనను శాలువాతో కప్పి, స్మృతి చిహ్నంతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన భేటీలో, సమకాలీన సామాజిక అంశాలు మరియు పత్రికా రంగం పోషిస్తున్న కీలక పాత్రపై వారు చర్చించారు. నిష్పక్షపాత వార్తలతో 'నమస్తే మహాప్రభ' పత్రిక ప్రజలకు చేరువవుతున్న తీరును కృష్ణయ్యగారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పత్రికా ప్రతినిధులు మరియు ఆరుహి గ్రూప్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## గాంధారి, బిసి సంక్షేమ సంఘ నాయకులు నూతన ఎస్ ఐ మహేందర్ సన్మానం




**గాంధారి, ఏప్రిల్ 11 (మహాప్రభ)**

కామారెడ్డి జిల్లా గాంధారి మండల ఎస్ఐ మహేందర్ ను బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు గ్రామంలో గల పలు సమస్యల గురించి చర్చించారు. ఆదివారం జరిగే సంతలో సంతలో ట్రాఫిక్ సమస్యల పై వేసవికాలంలో యువత మద్యం మత్తులో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అవుతున్నారు. అని బీసీ సంక్షేమ సంఘ నాయకులు ఎస్సై మహేందర్, దృష్టికి తీసుకెళ్లారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు పూలే..

**మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్..**

**మెదక్ జిల్లా -11ఏప్రిల్ (మహాప్రభ)**



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ కొనియాడారు. శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జ్యోతిబా పూలే చూపిన మార్గంలో నడుస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమాన న్యాయం అందాలంటే సామాజిక న్యాయం ద్వారానే సాధ్యమని నమ్మి, ఆ దిశగా పోరాడిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి.జగపతి,అకిరెడ్డి.కృష్ణారెడ్డి, న్యాయవాది జీవన్ రావు,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు,కోకన్వీనర్ లు కిష్టా గౌడ్,లింగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దీపక్ కుమార్, గౌస్, పార్టీ నాయకులు ప్రభు రెడ్డి, సురేందర్ గౌడ్,మాయ మల్లేశం, ఆర్కే. శ్రీనివాస్,కిషోర్ కుమార్, చంద్రశేఖర్ గౌడ్,గట్టేష్,ఇస్మాయిల్, సునీల్,సంతోష్,సాయి కుమార్, బాలరాజు,నరేందర్,శంకర్, నవీన్,కనక చారి,కిరణ్,స్వామి నాయక్ ఎంబిపూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్-తూప్రాన్ హైవే పై రోడ్డు ప్రమాదం

**శివంపేట, ఏప్రిల్ 11 (మహాప్రభ):**



శివంపేట మండలం చిన్న గొట్టుముక్కల గ్రామానికి చెందిన బేతాళ రాములు శనివారం రాత్రి నర్సాపూర్ నుండి ఇంటికి వస్తున్న సమయంలో తూప్రాన్ నర్సాపూర్ హైవే పక్కన ఆగి ఉన్న అశోక్ లేలాండ్ అనే ట్రక్కును ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో రాములు కి తీవ్ర గాయాలయ్యాయి. హుటా హుటిన హాస్పిటల్ కి తరలించాగా చికిత్స పొందుతూ మరణించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిజినెస్

## బలపడిన సూచీలు లాభాల్లో స్టాక్ మార్కెట్లు ..!



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల బాటపట్టాయి. బ్యాంకింగ్ రంగ షేర్లకు మదుపర్ల నుంచి వచ్చిన కొనుగోలు మద్దతుతో పాటు అంతర్జాతీయ పరిణామాలు సానుకూలంగా మారడంతో సూచీలు బలపడ్డాయి. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, క్రూడాయిల్ ధరలు దిగివస్తుండటం మార్కెట్ సెంటిమెంట్‌కు ఊతమిచ్చినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ట్రేడింగ్ ముగిసే సమయానికి 30 షేర్ల సూచీ సెన్సెక్స్ 918.60 పాయింట్లు (1.20%) ఎగబాకి 77,550.25 వద్ద ముగిసింది. ఒక దశలో ఇది వెయ్యి పాయింట్లకు పైగా పెరిగింది. మరోవైపు నిఫ్టీ 275.50 పాయింట్లు (1.16%) పెరిగి 24,050.60 వద్ద స్థిరపడింది. రంగాలవారీగా చూస్తే .... బ్యాంకింగ్, ఆటో, క్యాపిటల్ గూడ్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాలు మంచి ప్రదర్శన కనబరిచాయి. ముఖ్యంగా వాహన రంగ సూచీ 2.75% పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. బ్యాంకింగ్ సూచీ కూడా 2.06% లాభపడింది. అదే సమయంలో ఐటీ, దాని అనుబంధ రంగాల్లో మాత్రం అమ్మకాలు నమోదై నష్టాలు చవిచూశాయి. షేర్ల వారీగా ... ఏషియన్ పెయింట్స్ సుమారు 4% పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి ప్రధాన షేర్లు 2%కు పైగా లాభపడ్డాయి. మరోవైపు ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా షేర్లు ఒత్తిడికి లోనయ్యాయి. వారాంతపు దఅష్ట్యా మార్కెట్ ప్రదర్శన గణనీయంగా మెరుగుపడింది. ఈ వారం మొత్తం సెన్సెక్స్ 4,230.7 పాయింట్లు (5.77%) లాభపడగా, నిఫ్టీ 1,337.50 పాయింట్లు (5.88%) ఎగబాకింది. అదే సమయంలో స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు కూడా వరుసగా 1.64%, 1.50% పెరిగాయి. మొత్తం మీద గ్లోబల్ సంకేతాలు అనుకూలంగా మారడం, చమురు ధరల తగ్గుదల, బ్యాంకింగ్ రంగంలో కొనుగోళ్లు పెరగడం వంటి అంశాలు మార్కెట్ ర్యాలీకి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

## బంగారం ధరల్లో ఊహించని సీన్..

### ఒక్కసారిగా ధరలు పెరుగుదల.



బంగారం కొనుగోలుచేసేవారికి బిగ్ షాక్ తగిలింది. గోల్డ్ రేట్లు భారీగా పెరుగుదల నమోదు చేశాయి. ఒక్కసారిగా ఉన్నట్లుండి ధరలు హైక్ అయ్యాయి. మొన్నటివరకు ధరలు పడిపోగా.. ఇప్పుడు మళ్లీ పెరుగుతూ వస్తోన్నాయి. అంతర్జాతీయంగా అనిశ్చితి, ట్రంప్ ప్రకటనలు, ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం బంగారం ధరలపై పడింది. శనివారం బంగారం, వెండి ధరలు దేశంలోని వివిధ నగరాల్లో ఎలా ఉన్నాయంటే. హైదరాబాద్‌లో 10 గ్రాములు 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,840 వద్ద కొనసాగుతోంది. ఇక నిన్న రూ.1,52,350గా ఉండగా.. నిన్నటితో చూసుకుంటే రూ.490 పెరిగింది. ఇక 22 క్యారెట్ల ధర ప్రస్తుతం రూ.1,40,100 వద్ద కొనసాగుతోండగా.. నిన్న రూ.1,39,650 వద్ద ఉంది. నిన్నటితో పోలిస్తే రూ.450 పెరిగిందని చెప్పవచ్చు. అటు చెన్నైలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,53,820 వద్ద కొనసాగుతోంది. నిన్న రూ.1,54,090గా ఉంది. అటు 22 క్యారెట్ల ధర రూ.1,41,000గా ఉండగా.. శుక్రవారం రూ.1,41,250 వద్ద స్థిరపడింది. అటు బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,52,840 వద్ద ఉండగా.. నిన్న రూ.1,40,100 వద్ద స్థిరపడింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,52,990 వద్ద ఉండగా.. నిన్న రూ.1,40,250 వద్ద ట్రేడవుతోంది. ఇక ముంబైలో 24 క్యారెట్ల రేటు రూ.1,52,840 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,100 వద్ద ఉంది. ఇక వెండి ధరలు చూస్తే.. ముంబైలో కిలో సిల్వర్ రేటు రూ.2.60 లక్షల వద్ద ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి రూ.2.65 లక్షల వద్ద ఉండగా.. చెన్నైలో కూడా ఇదే ధర కొనసాగుతోంది. మొత్తానికి బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ పెరుగుదల ఇంకెంత కాలం కొనసాగుతుందనేది చూడాలి.

## నిస్సాన్ టచ్‌పాయింట్ల విస్తరణ

**ముంబై,**


నిస్సాన్ మోటర్స్..ప్రస్తుతేడాది తొలి త్రైమాసికం(జనవరి–మార్చి మధ్యకాలంలో) దేశవ్యాప్తంగా 54 కొత్తగా టచ్‌పాయింట్లను ప్రారంభించింది. వీటిలో 3ఎస్(సేల్స్, సర్వీసెస్, స్పేర్‌పార్ట్స్) సేవలు కూడా అందిస్తున్నట్టు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ వాత్సా తెలిపారుకస్టమర్లకు మరింత చేరువకావాలనే ఉద్దేశంతో టచ్‌పాయింట్లను వచ్చే మార్చి నాటికి 400కి పెంచుకోనున్నట్టు ఆయన ప్రకటించారు.




# స్పోర్ట్స్

## వైభవ్ ఆటకు కోహ్లీ ఫిదా.. 'భలే ఆడావు' అంటూ ఆటోగ్రాఫ్..!

ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆటకు దిగ్గజాలు ఫిదా అవుతున్నారు. అనామక బౌలర్లను అలవోకగా బాదేస్తున్న వైభవ్.. ప్రపంచ స్థాయి పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్, హేజిల్‌వుడ్‌లను సునాయసంగా ఎదుర్కోవడం చూసి 'వారెవ్వా ఏమన్నా టాలెంటా' అని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ చిచ్చరపిడుగు వీరకొట్టుడును ప్రత్యక్షంగా వీక్షించిన విరాట్ కోహ్లీ సైతం 'భలే ఆడావు చిన్నోడా' అని కితాబిచ్చాడు. అంతేనా.. మ్యాచ్ అనంతరం వైభవ్‌కు ప్రేమగా ఆటోగ్రాఫ్ ఇచ్చి జోరు ఇలానే సాగనీ అని మనస్ఫూర్తిగా అభినందించాడు విరాట్.అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రానికి ముందే సంచనాలు సృష్టిస్తున్నాడు వైభవ్ సూర్యవంశీ. పదిహేనేళ్ల ఈ కుర్రాడు సుడిగాలి




ఇన్నింగ్స్‌లతో క్రికెట్‌ను ఎంతో ప్రేమించే భారతీయుల మనసులు చూరగొంటున్నాడు. ఒకప్పుడు సచిన్, కోహ్లీ కోసం స్టేడియాలకు తరలి వచ్చిన అభిమానులు ఇప్పుడు వైభవ్ ఆటను కళ్లారా చూసేందుకు పోటెత్తుతున్నారు. ఐపీఎల్‌లో పిడుగల్లే విరుచుకుపడుతున్న లెఫ్ట్ హ్యాండర్ ఆటను శుక్రవారం భారత లెజెండ్ విరాట్ కోహ్లీ స్వయంగా చూసి ఫిదా అయిపోయాడు.వరల్డ్ క్లాస్ బౌలర్లను సైతం అలవోకగా ఎదుర్కొంటున్న అతడి ధైర్యం, ప్రతిభను కొనియాడిన విరాట్ మ్యాచ్ అనంతరం ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. వెల్‌డన్ వైభవ్ అని వైభవ్ క్యాప్ మీద సంతకం చేశాడు కోహ్లీ. ఆర్సీబీపై 78 పరుగులతో రాణించిన ఈ కుర్ర పవర్ హిట్టర్ రాజస్థాన్ నాలుగో విజయంలో కీలకమయ్యాడు. పవర్ ప్లేలోనే అర్ధ శతకం బాదేసి బెంగళూరు నుంచి విజయాన్ని లాగేసుకున్నందుకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'తో పాటు ఆరెంజ్ క్యాప్(300 పరుగులు)ను కూడా అందుకున్నాడీ డాషింగ్ బ్యాటర్. కొసమెరుపు ఏంటంటే.. ఈ మ్యాచ్‌లో వైభవ్ తుఫాన్ ఇన్నింగ్స్‌ను విరాట్ అద్భుత క్యాచ్‌తో ముగించాడు.

## హమ్మయ్య గెలిచాం

### ఊపిరి పీల్చుకున్న సీఎస్కే ఫ్యాన్స్.. ఐపీఎల్ 2026లో బోణీ..!

-ఐపీఎల్ 2026లో బోణీ కొట్టిన సీఎస్కే
-డీసీపై 23 పరుగుల తేడాతో విక్టరీ
-వరుసగా రెండో మ్యాచ్‌లో ఓడిన డీసీ



ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఐపీఎల్ 2026లో బోణీ కొట్టింది. హ్యాట్రిక్ ఓటములతో సీజన్‌ను ప్రారంభించిన ఆ జట్టు.. శనివారం చెపాక్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచులో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసి.. 212 రన్స్ చేసింది. అనంతరం ఢిల్లీని 189 పరుగులకు ఆలౌట్ చేసింది. ఈ విజయంతో పాయింట్ల ఖాతాను సీఎస్కే తెరిచింది. పదో స్థానం నుంచి 9వ స్థానానికి చేరింది. 213 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు మెరుపు శుభారంభం దక్కింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (18), పథుమ్ నిస్సాంక (41) ఐదు ఓవర్లలో 61 పరుగులు జోడించారు. దీంతో ఛేజింగ్‌కు బలమైన పునాది వేశారు. కానీ ఆ తర్వాత సీన్ రివర్స్ అయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లే.. ఔట్ అయ్యారు. 61/0తో ఉన్న డీసీ.. 76/4తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ సమయంలో ట్రిస్టన్ స్టబ్స్ (60), డేవిడ్ మిల్లర్ (17) ఆదుకునే ప్రయత్నం చేశారు. తీరా స్కోరు వేగం పెంచే క్రమంలో ఔట్ అయిపోయారు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ ఓటమి ముందే ఖరారైపోయింది. చివరకు సరిగ్గా 20 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్.. 189 పరుగులకు ఆలౌట్ అయింది. 23 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. సీఎస్కే బౌలర్లలో జెమీ ఓవర్టన్ అత్యధికంగా 4 వికెట్లు తీశాడు. అన్షుల్ కాంబోజ్ 3, ఖలీల్ అహ్మద్, గుర్జప్నీత్ సింగ్, నూర్ అహ్మద్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. సంజూ శాంసన్ (56 బంతుల్లో 115 నాటౌట్) అజేయం సెంచరీతో భారీ స్కోరు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. ఆయుశ్ మాత్రే 36 బంతుల్లో 59 పరుగులు చేశాడు. ఈ విజయంతో ఐపీఎల్ 2026లో సీఎస్కే బోణీ కొట్టింది. పాయింట్ల పట్టికలో రెండు పాయింట్స్ జమ చేసుకుని పదో ప్లేసు నుంచి 9వ స్థానానికి చేరింది. కోల్‌కతా నైట్ రైడర్స్ పదో ప్లేసుకు పడిపోయింది.

## పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో మరో వివాదం..

### క్రీజ్ నుంచి పక్కకు వెళ్లిన కివీస్ బ్యాటర్.. వీడియో



ఇస్లామాబాద్:

పాకిస్థాన్ సూపర్ లీగ్ లో మరో వివాదం చోటుచేసుకున్నది. క్వెట్టా గ్లేడియర్స్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్‌కు వ్యతిరేకిస్తూ.. రావాల్పిండి బ్యాటర్ డారెల్ మిచ్చెల్ క్రీజ్ నుంచి పక్కకు వెళ్లాడు. తారిక్ బౌలింగ్‌లో ఆడేందుకు మిచ్చెల్ అయిష్టత ప్రదర్శించాడు. రావాల్పిండి చేజింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. బౌలర్ తారిక్ యాక్షన్‌పై గతంలోనూ కొందరు బ్యాటర్లు అనుమానాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. బౌలింగ్ చేసే క్రమంలో అతను క్రీజ్ వద్దకు వచ్చిన తర్వాత కాసేపు ఆగి ఆ తర్వాత బంతిని డెలివరీ చేస్తాడు. ఆ యాక్షన్ వల్ల కొందరు బ్యాటర్లు అతన్ని ఆడేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఇక న్యూజిలాండ్ బ్యాటర్ డారెల్ మిచ్చెల్ కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆ ఇబ్బంది ఎదుర్కొన్నాడు. తారిక్ వేసిన ఓ బంతిని ప్యాడిల్ స్వీప్ చేసిన మిచ్చెల్.. ఆ తర్వాత బంతి వేసే సమయంలో క్రీజ్ పక్కకు వెళ్లాడు. ఆ తర్వాత కూడా మరో బంతికి మిచెల్ అలాగే పక్కకు జరిగాడు. తారిక్ యాక్షన్ సరిగా లేదన్నట్లు మిచ్చెల్ అసహనం వ్యక్తం చేశాడు. ఆ సమయంలో అంపైర్ జోక్యం చేసుకుని బ్యాటర్‌తో మాట్లాడాడు. కానీ సౌద్ షకీల్ బౌలింగ్‌లో మిచ్చెల్ ఔటయ్యాడు. 61 రన్స్ తేడాతో రావల్పిండి జట్టు ఓటమిపాలైంది.

# ప్యారడైజ్ నుంచి కాయదు లోహర్ లుక్ విడుదల

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయదు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ÷ూఒ÷ఎ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.







## మతిపోగొడుతున్న మీనాక్షి కిలాడి బ్యూటీ కిర్రాక్ అందం

# అనుపమ ఫాలో అవుతున్న ఫార్ములా ఏంటి ??

అనుపమ పరమేశ్వరన్ లాస్ట్ ఇయర్ ఎన్ని సినిమాలు చేశారో తెలుసా? ఆ నెంబర్ ని ఈ ఇయర్ రిపీట్ చేస్తారా? అసలు సినిమాల సెలక్షన్ విషయంలో ఆమె ఫాలో అవుతున్న విధానం ఏంటి? డైరక్షన్ కలలను సైడ్ చేసేశారా? ఇలాంటి చాలా విషయాలు డిస్కస్ చేసుకుందాం వచ్చేయండి. సినిమాల ఎంపికలో అనుపమ పరమేశ్వరన్ తన ప్రాధాన్యతలను మార్చుకున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది. అనుపమ సైన్ చేశారంటే సినిమాలో ఏదో స్పెషాలిటీ ఉండి తీరుతుందని ఇప్పటికే చాలా మంది ఫిక్సయ్యారు. అయితే నేపథ్యం, లేకుంటే కథ, కథనం.. ఎక్కడో ఏదో కొత్తగా ఉంటేనే సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు ఈ బ్యూటీ. లాస్ట్ ఇయర్ ఏకంగా అరడజను సినిమాలతో మెప్పించారు అనుపమ. వాటిలో కొన్ని పెద్దగా ఆడకపోయినా, మరికొన్ని మాత్రం ఆమెకు చాలా సినిమాలను తెచ్చిపెట్టాయి. ఈ ఏడాది కూడా లాక్ డౌన్ మూవీ ఉంది ఆమె ఖాతాలో. మరోవైపు తెలుగులో క్రేజీ కల్యాణం అనే సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు షాన్ తో అనుపమ మూవీ కూడా ప్రేక్షకుల్లో ఇంట్రస్ట్ క్రియేట్ చేస్తోంది. గతంలో వీరిద్దరూ కలిసి చేసిన ఓ షార్ట్ పిల్మ్ జనాల్లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు అదే జోడీ తెరమీదకు రానుండటంతో క్రేజీ బజ్ స్టార్ట్ అయింది. నటిగా ఎంత ఎదిగినా, డైరక్టర్‌గానూ ప్రూవ్ చేసుకోవాలన్నది ఈ బ్యూటీ డ్రీమ్. అందుకే ఏ సెట్లో ఉన్నా, డైరక్షన్ డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్నట్టుగానే ఫీలవుతున్నానంటారు ఈ లేడీ



## నెట్‌ఫ్లిక్స్‌లోకి ఉస్తాద్ భగత్ సింగ్




పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ఏప్రిల్ 16 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. గతంలో దీనికి సంబంధించి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ తాజాగా నెట్‌ఫ్లిక్స్ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో పవన్‌కు జోడీగా రాశీఖన్నా, శ్రీలీల నటించారు. నల్లమలకు సమీపంలో ఓ గూడెం అది. అక్కడికి పాఠాలు బోధించేందుకు చంద్రశేఖర్ రావు (కె.ఎస్.రవికుమార్) అనే మాస్టారు వస్తారు. అక్కడి జనం కోసం తన జీతాన్ని, జీవితాన్ని అంకితం చేస్తాడు. కూలి పనులకు వెళ్లే పిల్లలు మళ్లీ చదువుల కోసం బడి బాట పట్టేలా చేస్తారు. ఆ ఊళ్లోనే పుట్టి పెరిగి అనాథగా ఉన్న చిన్నయ్యని చేరదీసి అతనికి సంరక్షకుడిగా మారి చదువు చెప్పిస్తాడు. ఆ కుర్రాడి భావాలు, అతనిలోని ఆవేశం గ్రహించి భగత్‌సింగ్ అని పేరు పెడతాడు. తన తండ్రిని ఉస్తాద్ అని పిలిచేవారని తన పూర్తి పేరును ఉస్తాద్ భగత్‌సింగ్ అని చెప్పుకొంటాడు ఆ కుర్రాడు. ఆ తర్వాత సేవాగుణం ఉన్న మాస్టారు రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి అవుతారు. చిన్నప్పటి ఉస్తాద్ భగత్‌సింగ్ పెద్దయ్యాక ఏసీపీ (పవన్‌కల్యాణ్) అవుతాడు. ముఖ్యమంత్రి అయిన తన గురువుకు ఎప్పుడూ రక్షణగా ఉంటుంటాడు. అయితే అసాంఘిక శక్తులతో సంబంధాలున్న చెదలమర్రి నల్లనాగప్ప (పార్తిబన్) ముఖ్యమంత్రి పీఠంపై కన్నేస్తాడు. చంద్రశేఖర్‌రావుని అంతం చేయాలని పథకం రచిస్తాడు. మరి నల్లనాగప్పని ఏసీపీ ఉస్తాద్ భగత్‌సింగ్ ఎలా ఎదుర్కొన్నాడు? ఉస్తాద్ జీవితంలోకి వచ్చిన లీల (శ్రీలీల), శ్లోక (రాశీఖన్నా) ఎవరు అన్నది చిత్ర కథ.

# ఓటిటిలోకి యూత్ మూవీ

తమిళంలో ఘనవిజయం సాధించి, తెలుగులోనూ మంచి ఆదరణ పొందిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'యూత్' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా ఈ చిత్రం ఏప్రిల్ 16, 2026 నుంచి స్ట్రీమింగ్ కానుంది. కెన్ కరుణాస్ ఈ చిత్రంలో కథనాయకుడిగా నటించడంతో పాటు దర్శకత్వం వహించగా.. అనీషా అనిల్ కుమార్, మీనాక్షి దినేష్, ప్రియాన్షీ యాదవ్, సూరజ్ వెంజరమూడు, దేవదర్శిని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మార్చి 19న తమిళంలో, మార్చి 27న తెలుగులో థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది ఈ చిత్రం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక మధ్యతరగతి టీనేజర్ తన స్కూల్, కాలేజ్ రోజుల్లో ప్రేమ కోసం చేసే ప్రయత్నాలు, ఎదుర్కొన్న అవమానాలు మరియు బ్రేకప్స్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఒక యువకుడు తన జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాల నుండి ఎలా పరిణతి చెందాడు అనే అంశాన్ని దర్శకుడు వినోదాత్మకంగా, భావోద్వేగపూరితంగా తెరకెక్కించారు.




Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com